
# కోరిక

- డి. లక్ష్మీరాజేశ్వరి




**మ**హీధర్‌రావుగారి మనస్సంతా బాధతో నిండిపోయింది. అతని మనస్సులో ఆలోచనలు వాయు గుండం పడినప్పుడు సముద్రంలో అల్లకల్లోలంగ ఎగిసిపడే కెరటాల మాదరిగ వున్నాయి. అతను ఇంటి దగ్గర నుంచి బయలుదేరింది ఒక పని మీద, ఇక్కడ జరిగింది మరొక ఘోరమయిన విషాధ సంఘటన. అది అతని మనస్సు మీద గట్టి దెబ్బ తీసింది. అది గుర్తుకు రాగానే శరీరం జలదరించింది గుండె వేగంగ కొట్టుకుంటోంది. ఇది కలో, వాస్తవమో కూడా తెలియటం లేదు అతనికి. తన పక్కన ఉన్న ఐదు సంవత్సరాల పసిపాప ప్రీతిని చూడగానే కల కాదు నిజం అనిపించింది. ఆ పాపను తీసుకుని గాఢంగ నిట్టూర్చాడు.

సరిగ్గా అప్పుడే, "మా మమ్మీ. డాడీ! ఏరి? మీరు వచ్చారు! నన్ను ఎక్కడికి తీసుకు వెళుతున్నారు!" భయం, భయంగ అడిగింది చిన్నారి ప్రీతి.

ఒక్క క్షణం ఆ పాపకు బదులు చెప్పలేక పోయాడతను.

"ఏమండీ! చెప్పండీ!" అని ఏడుపులంకించుకుంది ఆ పాప. కంగారు పడిపోయాడతను. "అరెరె! పాపా! ఏడవకు." అని, ఎత్తుకుని, "మీ మమ్మీ, డాడీ, అర్జంటుగ ఊరెళ్ళారు. నిన్ను నాకు అప్పగించి. త్వరలోనే వచ్చేస్తారు" అన్నాడు




విచారంగ. ఆ పసి పాపకు అబద్ధం చెబుతున్నందుకు అతని మనస్సు తీరని ఆవేదనకి బాధకు గురయింది.

"అన్ని అబద్ధాలే! మా మమ్మీ, డాడీ నేను లేకుండా ఎప్పుడు ఎక్కడికి వెళ్ళరు" అంది పాప ఎక్కుతునే.

పాపకి ఏమని చెప్పాలో తోచక, పసి పిల్లలను ఎలా సముదాయించాలో తెలియని అతనికి ప్రీతి ఏడుపు మానిపించటం బ్రహ్మ ప్రళయమే అయింది. ఎలా అయితే పావు గంటకి ప్రీతి ఏడుపు మానిపించగలిగాడు.

ఆ పాపని తీసుకుని తన ఊరికి బయలుదేరాడు. అతను ప్రీతితో బస్సెక్కి కూర్చున్నాడు. అతనికి ఇంకా నమ్మశక్యంగాలేదు. ప్రీతి వైపు చూచాడు. అమాయకంగ నిద్రపోతోంది. తనవడిలో, భగవంతుని వింత ఆట కాకపోతే ఇలా జరుగుతుందా? అతని మనస్సు జరిగినదాని గురించే ఆలోచిస్తోంది. అతని మనస్సు బాధగ మూలిగింది.

"సావిత్రీ! సావిత్రీ! నేను ఒకసారి హైదరాబాదు వెళ్ళి వస్తాను!" అన్నాడు మహీధర రావు.

"ఎందుకండీ! అసలే తిండికి లేక బాధ పడుతుంటే అనవసరపు ఖర్చు" అంది సావిత్రి.

"ఖర్చు కాదు సావిత్రీ! అక్కడ నా ఫ్రెండ్ రాజశేఖర్ ఉన్నాడు. అతను మంచి వాడు, ఆస్తిపరుడు. ఇతరులకు సహాయం చెయ్యగల మంచి మనస్సు కలవాడు. అదీగాక మంచి పొజిషన్‌లో ఉన్నాడు. వాడిని ఒకసారి కలిసి వస్తే మంచిదని, ఏది అడిగినా కాదనడు. డబ్బు అడుగుదామని. మన పరిస్థితి వివరిస్తే ఏదయిన మంచి సలహా ఇవ్వగలడు!" అంటూ ఆగాడు.

"ఇప్పుడు చార్జీలకు డబ్బు ఏదండీ!" సందేహంగ అడిగింది సావిత్రి.

"అదీ ఆలోచించాను. నాకు చిన్నప్పుడు ఆటలలో వచ్చిన ప్రజంటేషన్స్ అమ్మి, డబ్బు తెచ్చాను. అవి తీసుకుని వెళతాను!"

"సరే అలాగే వెళ్ళిరండీ! ఈసారితోనయిన మన కష్టాలు గట్టెక్కితే అదే సంతోషం" అంది సావిత్రి.

శేఖర్ ఇంటిని వెతుక్కుంటూ వచ్చాడు మహీధర్ రావు కొండంత ఆశతో వచ్చిన అతనికి పిడుగులాంటి వార్త తెలిసింది. కాళ్ళు వణికి పోయాయి. శరీరమంతా కంపించి పోయింది. ఎలాగో ధైర్యాన్ని కూడ దీసుకుని హాస్పటల్‌కి వచ్చాడతను. మృత్యువుకి దగ్గరలో ఉన్న స్నేహితుని చూచి బావురమన్నాడు. తను వచ్చింది శేఖర్ సహాయం కోసం. కానీ ఇక్కడ జరిగింది. శేఖర్ ఆఖరి దశ. అతనిలో దుఃఖం పెల్లుబికింది. శేఖర్‌ని చూడగానే అతను నిలవలేకపోయాడు. తను శేఖర్ చిన్నప్పటి నుండి కలిసి తిరిగిన ప్రదేశాలు, సంఘటనలు కళ్ళ ముందు గిరగిర తిరగసాగాయి.

ఇంతలో డాక్టర్ వచ్చి, "మీరు అతనికి ఏమవుతారు?" అడిగాడు మహీధర్ రావుని.

"స్నేహితుడని!" పొడిగ చెప్పాడు.

"నేను సేకరించిన సమాచారం ప్రకారం అతనికి బంధువులు ఎవరు లేరని తెలిసింది. ఒక పసిపాప మాత్రం ఉందట. భార్య భర్తలిద్దరు ఒకేసారి ప్రమాదంలో చిక్కుకున్నారు. ఇక ఆ పాపని ఆ దేవుడే కాపాడాలి!" అన్నాడు డాక్టర్.

"అసలు ఏం జరిగింది డాక్టర్!"

స్కూటర్ మీద వస్తున్నారు. యాక్సిడెంట్ అయింది అంతే ఆమె అక్కడికక్కడే మరణించింది. ఇతనికి బాగ దెబ్బలు తగిలాయి. బ్రతకటం కష్టం కావచ్చు. అయిన మా ప్రయత్నం మేము చేస్తున్నాము!"

శేఖర్ స్పృహ వచ్చింది. "దాహం" అడిగాడు.

నర్స్ మంచి నీళ్ళు పట్టింది.

"నా భార్య ఎలా ఉంది!" అస్పష్టంగా అడిగాడు.

"ఫరవాలేదు మిస్టర్ రాజశేఖర్. ఆమె ప్రక్క రూమ్‌లో ఉంది. పెద్దగ గాయలేమి తగలలేదు ఆమెకు!" చెప్పాడు డాక్టర్. మహీధర్ రావుని చూపించి, "ఇతన్ని మీరు గుర్తించగలరా! శేఖర్‌గారు!" అడిగాడు డాక్టర్.

అతని వైపు ఒకసారి చూచి, "నువ్వు, నువ్వు మహీవి కదురా!" అన్నాడు.

అవునన్నట్టు తల ఊపాడు!

శేఖర్ ముఖం దీప్తి వంతమయింది మహీధర్‌ని చూడగానే, "ఒరేయ్ మహీ! ఇన్నాళ్ళ నుంచి నన్ను చూడటానికి రాకపోయిన ఆఖరి చూపు చూడటానికి వచ్చావురా, నన్ను చూడాలని ఇప్పటికి అనిపించిందిరా! భగవంతుడు దయామయుడురా. లేకపోతే ఈ సమయంలో నువ్వు రావటమేమిటిరా. మహీ! నాకు ఒక మాట యిస్తావురా!" అని ఆగాడు.

"శేఖర్! నువ్వు ఏమి మాట్లాడకు. నీ ఆరోగ్యం కుదుట పడగానే, అన్ని మాట్లాడుకుందాము!" అన్నాడు మహీధర్‌రావు, అతని కంఠం వణకింది.

"నన్ను పూర్తిగ చెప్పని మహీ! నేను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాను, రేణుకను. అందుకే మా ఇరువురి పెద్దలకు మేము శత్రువులమయ్యాము. అయినా మేము బాధపడలేదు ఏనాడు! మేము చాలా హాపీగానే గడిపాము. మాకు ఒక పాప కూడ కలిగింది. భగవంతుని దయవలన డబ్బుకి కూడా లోటులేదు. మమ్మల్ని ఎగతాళి చేసిన వారందరికంటే ఉన్నత స్థితిలోనే ఉన్నాము!" అబ్బ అంటూ మూలిగాడు బాధతో శేఖర్.

కొన్ని నిమిషాలు అతి భయంకరమయిన

నిశ్శబ్దం అలముకుంది. వింటున్న శ్రోతలు ఊపిరి బిగపట్టి అతను చెప్పే మాటలు వింటున్నారు.

మళ్ళీ పెదవి విప్పాడు శేఖర్. "మా కాపురం ఆ దేవుడే చూడ లేకపోయాడు మహీ! నా భార్యా, బిడ్డను వదిలి వంటరిగా వెళ్ళవలసి వచ్చింది. ఈ లోకంలో ఆడవాళ్ళు వంటరిగా బ్రతక లేరు అని నీకు తెలుసు. వాళ్ళకి నీ అండ కావాలి. అది నువ్వు ఇవ్వగలవా? చెప్పు మహీ!"

"శేఖర్! నువ్వు ఏవేవో ఆలోచించి బాధ పడుతున్నావు. నీకు అంతా సవ్యంగా జరుగుతుంది. అవన్నీ మరిచిపో!"

"మహీ! అదంతా అధిక ప్రసంగం. నాకు జవాబు కావాలి. ఇష్టమా? కాదో? చెప్పాలి. ఇష్టం అంటే నా ఆస్తిని కాపాడు, నీ నీడలో వారిని చీకు చింత లేకుండా బ్రతకని! అది చాలు. ఇష్టం లేదు అన్నావా, దిక్కులేని వాళ్ళకు దేవుడే దిక్కు అని ఊరుకుంటాను!" అతని కంఠం నీరసంగ పలికింది.

"శేఖర్! నువ్వు చెప్పినట్టు వింటాను!" అని, అతని చేతిలో చెయ్యి వేసాడు మహీధర్ రావు.

ఆ చేతిని పట్టుకుని తృప్తి పడ్డాడు. మరు క్షణం అతని శ్వాస అనంత వాయువుల్లో కలిసిపోయింది.

భార్య భర్తలిద్దరికి దహన క్రియలు జరిపించి, ప్రీతిని తీసుకుని బయలుదేరాడు మహీధర్‌రావు తన పల్లెకి.

ఇంటికి వచ్చి భార్యకు జరిగినదంతా పూస గుచ్చినట్టు చెప్పాడు. ఆమె ప్రీతిని ఆప్యాయంగా దగ్గరకు తీసుకుంది. అంతవరకు దరిద్రంతోనే బాధలు పడటం కాక పిల్లలు కూడ లేరువారికి. వారు పల్లె వదలి హైదరాబాదు చేరుకున్నారు. ప్రీతి ఆస్తితో అతను బిజినెస్ మొదలు పెట్టాడు. అతని దశ మారింది. ఇద్దరు పిల్లల తండ్రి అయ్యాడు. లక్షలు గడించాడు. ఇప్పుడు ఇతరులకు సహాయం చేసేంత ఎత్తుకు ఎదిగిపోయాడు. దీని కంతటికి కారణం ప్రీతి రాక అని ఆ భార్యాభర్తల నమ్మకం. పిల్లలు పుట్టినా కూడ ప్రీతి మీద ప్రేమ తరగలేదు వారికి, ఒక రకంగ పెరిగిందనే చెప్పాలి.

ఇద్దరు కొడుకులు పెద్దవాడు విమల్, చిన్నవాడు కమల్, పెద్ద వాళ్ళు గారాబమే వారి పట్ల శాపంగా మారింది. వాళ్ళ పిల్లలు కాదు పిడుగులు. వారికి ఏది కావాలంటే అది ఇచ్చి తీరవలసిందే ఇవ్వకపోతే అది ఇచ్చిన దాక అన్నము ముట్టరు. వారి అల్లరి మహా కష్టంగ తయారయింది ఇంట్లో. చిన్నప్పుడు ముద్దు చేసి వారు అడిగినది ఇచ్చేవారు. అది ఏకు మేకయింది ఇప్పుడు ప్రీతికి ఇది మహా ఇబ్బందిగ ఉంది. వారి చేష్టలు, తల్లిదండ్రుల బాధలు ఆమె మనస్సులో చెరగని ముద్రగ మిగిలిపోయాయి. ప్రీతి వారి దగ్గరికి కూడ పోదు. ఆమె మనస్సు ఎప్పుడు ఏదో ఆలోచిస్తూ వుంటుంది. ఇప్పటి కాలం పిల్లలలాగ చలాకీగ వుండదు. వయస్సుకు మించిన పెద్దరికం నేర్చుకుంది. కాల గర్భంలో కొన్ని సంవత్సరాలు గడిచిపోయాయి! పిల్లలు పెద్ద వారయ్యారు. విమల్, కమల్ అల్లరి వయస్సుతోపాటు పెరిగింది గాని తరగలేదు. తల్లిదండ్రులకు కూడ వారి చేష్టలు, పద్ధతులు నచ్చటం లేదు. ఏదయిన మందలించపోతే వారి మాట వినకపోగా మాకు మీరు పాఠాలు నేర్పవలసిన అవసరం లేదు. మీ పాత చింతకాయ పచ్చడి మాటలు, బూజుపట్టిన సాంప్రదాయాలు, నీతులు విని విని విసుగు పుట్టింది! మాకు ఎలా బ్రతకాలో తెలుసు! మీరు చెయ్యవలసిన దల్లా ఒక్కటే, మేము అడిగినంత డబ్బు ఇవ్వటం!

పిల్లలను ఎలా పెంచాలో వారికి తెలియలేదు. లేక లేక కలిగిన సంతానం అందునా మగపిల్లలు అతిగారాబం చేసి పాడు చేసారు. ఇప్పుడు బాధపడుతున్నారు. కాని ప్రయోజనం లేదు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నా ప్రయోజనమేముంది? చింతించి ప్రయోజనం లేదని దేవుని మీద వదిలి ఊరుకున్నారు. ప్రీతి విషయం మరొక రకంగా మారింది. ఆమెకు పెళ్ళీడు వచ్చింది. పెళ్ళి చెయ్యాలని ఆ దంపతులు అనుకున్నారు. కానీ ప్రీతి మాత్రం, "నేను పెళ్ళి చేసుకోను" అని మొండికేసింది.

"ఎందుకని!" అని మహీధర్ రావుగారు అడిగితే.

"అంకుల్ పెళ్ళి చేసుకుంటే సుఖం కంటే దుఃఖమే ఎక్కువ. అందుకు ప్రత్యక్ష సాక్ష్యం మన ఇల్లే. పెళ్ళి, పిల్లలు ఎందుకు అంకుల్, ఆ రొంపిలో దిగటం. తెలిసి తెలిసి, నేను దిగ దలచుకోలేదు. బ్రతికి ఉన్నన్నాళ్ళు హాయిగ దేవుని ధ్యానిస్తూ గడుపుతాను. ఇంతకంటే నాకు ఏమి అక్కర లేదు. నన్ను ఇలాగే బ్రతక నివ్వండి దయచేసి!" అని మొదలు పెడుతుంది.

అవాక్కయిపోయారు వాళ్ళు. ఏమిటీ ఇంట్లో జరిగే ప్రతి సంఘటన ప్రీతి మనస్సు మీద ఇంత బలంగ నాటుకు పోయాయా? ప్రీతి పెళ్ళి చెయ్యకుండా వుంటే శేఖర్ నన్ను క్షమించడు. ఇది మిత్ర ద్రోహం.... నో... అలా జరగటానికి వీల్లేదు. ఎలాగయిన ప్రీతికి పెళ్ళి జరిపించి తీరతాను. అని దృఢ నిశ్చయానికి వచ్చి, పెళ్ళి కొడుకుల వేట ప్రారంభించాడు. వచ్చిన ప్రతి పెళ్ళి కొడుకుని ప్రీతి తిప్పి కొట్టింది.


దానితో ఆ దంపతులకి దిగులు పట్టుకుంది. కొడుకులు చూడపోతే అలా, ప్రీతి పరిస్థితి ఇలా మానసికంగా కృంగిపోయారు.

ఆ రోజు మహీధర్ రావు బయట వరండాలో ఈజీ చైర్‌లో పడుకుని ఉన్నారు సిగార్ కాల్చుకుంటూ.

ఇంతలో వీధి గేటు ముందు టాక్సి ఆగింది. టాక్సి దిగి ఒక యువకుడు బుట్ట తీసుకుని, లోపలికి రావటం చూచారు వస్తున్నది ఎవరో ఆయనకి గుర్తు రాలేదు.

ఆ యువకుడు మహీధర్‌రావు దగ్గరకు వచ్చి,

## వెరైటీపాత్రలో రవీనా



అక్షయ్‌కుమార్ ప్రేమలోపడి కెరీర్‌ను నాశనం చేసుకున్న రవీనా ఆ తరువాత దానిలోనుండి బయటపడగలిగింది. ఆ షాక్‌నుంచి బయటపడిన రవీనా ఎంతో నేర్పు, ఓర్పుగా ఉండటం అలవాటుచేసుకుంది. శూల్ వంటి సినిమాలో సాధారణ గృహిణిగా, పదమూడు సంవత్సరముల అమ్మాయికి తల్లిగా నటించి ప్రేక్షకులను మెప్పించింది. ఇప్పుడు వైవాహిక జీవితంలో బలాత్కారానికి గురైన మహిళగా నటించనుంది. ఈ సినిమాలో రవీనా తన అద్భుత నటనతో మరొసారి తన అభిమానులను అలరించనుంది.

"నమస్తే సార్!" వినయంగ అన్నాడు.

"నమస్తే!" అంటూ, ఆ యువకుని వైపు తెరపార చూచాడు.

"నేను సార్ మురళీ కృష్ణని" అని, తనని తను పరిచయం చేసుకున్నాడతను.

"ఓ! నువ్వా! మురళీ ఎలా వున్నావు? ఇప్పుడేం చేస్తున్నావు!" ఆప్యాయంగ అడిగారు.

"ఇప్పుడు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్‌ని అయ్యానుసార్. మీకు చెప్పి, మీ ఆశీర్వాదం తీసుకుందామని వచ్చాను సార్" అన్నాడు.

"అలాగా! సాధించావన్నమాట అనుకున్నది వెరీ గుడ్. నా ఆశీసులు నీకు ఎప్పుడు వుంటాయి మురళీ!"

పళ్ళ బుట్ట అక్కడ పెట్టి, "నా తృప్తి కోసం ఇవి తీసుకోండి సార్!" మౌనంగ ఉండి పోయారు మహీధర్ రావు.

"వెళ్ళి వస్తానండీ!" అని, చేతులు జోడించి వెళ్ళాడు మురళి.

అతను వెళ్ళిన వైపే చూస్తుండి పోయాడు. మురళిని కొన్ని ఏళ్ళుగా ఎరుగున్నాడు. మంచి కుర్రవాడు. కష్టపడి పైకి వచ్చిన వాడు. చిన్న తనం నుంచి స్వశక్తితో చదువు కున్నవాడు. చిన్నప్పుడే కన్న తండ్రి దూరమయ్యాడు. తల్లిని, తనని బంధువులందురు తేలికగ, చులకనగ చూచేవారు నా నా బాధలు పెట్టేవారు. ఆ బాధలు భరించలేక కొడుకుని తీసుకుని బయటపడింది తల్లి. ఆ పసి హృదయం తల్లి పడే బాధను గ్రహించి తను తల్లికి సహాయపడేవాడు అన్ని విషయాలలో. చిన్నప్పటి నుంచి డబ్బు సంపాదన నేర్చుకున్నాడు. సోడాలు అమ్మేవాడు. కూరలు అమ్మేవాడు. బేరాలు లేకపోతే కూలిపని చేసేవాడు. ఏ పనయినా చేసి డబ్బు సంపాదించే వాడు. చదువుకోవాలనీ పట్టుదల కలవాడు. మెట్రిక్ పరీక్ష రాసి జిల్లా ఫస్ట్‌గ వచ్చాడు. ఆ తర్వాత బి.ఎ. పరీక్ష రాశాడు. యూనివర్సిటి ఫస్ట్‌గ వచ్చాడు. తర్వాత ఐ.ఎ.ఎస్ పరీక్ష రాసి ఉత్తీర్ణుడయ్యాడు. ట్రయినింగ్ పూర్తి చేసి ఇప్పుడు కలెక్టర్ అయ్యాడు!

మహీధర్ రావుగారి సలహా ప్రకారం మురళి చదువుకున్నాడు. ఒకరోజు యాదృచ్ఛికంగ సోడా తాగాడు మురళి దగ్గర. అదే రోజు అలవాటయి మురళి గురించి తెలుసుకునేట్టు చేసింది. దానిని మనస్సులో పెట్టుకుని ఇప్పుడు మురళిరాక. మురళి ఏ పరీక్ష రాసిన ఆయన ప్రోత్సాహం వలనే.

మురళి పరిచయం, ఇప్పుడు అతని రాక మహీధర్‌రావుగారి మనస్సులో ఆలోచన రేకెత్తించింది. మురళి మంచి సలక్షణమయినవాడు. అతని లాంటి వాళ్ళు అరుదుగ వుంటారు. అతని ఓర్పు, సహనం మహీధర్ రావుగారు ఎరగనిది కాదు. ప్రీతిని, మురళి అయితే అర్థం చేసుకుని అక్కున చేర్చుకోగలడు మంచి మనస్సు, అందం, ఆత్మవిశ్వాసం, మనో నిబ్బరం, ఆత్మ స్థైరం, అణకువ, పెద్దవాళ్ళ పట్ల అతను చూపే వినయ విధేయతలు ఎవరినయినా ముగ్ధుణ్ణి చేస్తాయి. అవును ప్రీతిని, మురళికిచ్చి పెళ్ళి చేస్తాను అని గట్టిగ నిర్ణయించుకున్నాడు.

ప్రీతి, మురళి కృష్ణల పెళ్ళి జరిగిపోయింది. ప్రీతి భర్తతో అత్తవారింటికి వచ్చింది.

మహీధర్ రావుగారికి చాల ఆనందంగా ఉంది ఇప్పుడు. ప్రీతిని పెళ్ళికి వప్పించేసరికి అతనికి తల ప్రాణం తోకకి వచ్చింది. మురళి కృష్ణ మహీధర్ రావుగారి కోరిక విని దిగ్భ్రాంతికి గురైయ్యాడు. ఆ తర్వాత కాదనలేకపోయాడు. ఎలాగయితేనేం పెళ్ళి సలక్షణంగ జరిగింది. మహీధర్ రావుగారి బాధ్యత ఇప్పుడు తీరిపోయింది. ప్రీతికి ఆమె తండ్రి రాజశేఖర్ యిచ్చిన ఆస్తి అంతా అణాపైసలతో యిచ్చేశాడు. తిరిగ్గా ఊపిరి తీసుకున్నాడు.

## నిర్మాతలను ఇబ్బందులకు గురిచేస్తున్న కరీనా



కరీనాకపూర్ నిర్మాతలను డేట్స్ విషయంలో ఇబ్బందులకు గురిచేస్తున్నదనే వార్తలు బాలీవుడ్‌లో వినపడుతున్నాయి. 'కహోనా ప్యార్ హై' సినిమాకు రాకేష్‌రోషన్ కరీనాకపూర్‌ని నటించమని అడిగితే డేట్స్ ఇవ్వడంలో గొడవపెట్టిందని అమీషాను హీరోయిన్‌గా తీసుకున్నాడు. ఇప్పుడు షారూఖ్ హోమ్ ప్రొడక్షన్ 'అశోకా ది గ్రేట్'లో డేట్స్ సరిగా ఇవ్వకుండా అతన్ని ఇబ్బంది పెట్టిందిట. కరీనా తన ప్రవర్తనను మార్చు కొనకపోతే సినిమాలమీద ఆశ వదులుకోవలసి వస్తుందనే అభిప్రాయం నిర్మాతలలో ఉంది!

మురళికృష్ణకి పెళ్ళి అయి ప్రీతి వచ్చిన దగ్గర నుంచి అతని జీవితం మారిపోయింది. అతను పెళ్ళి గురించి ఎన్నెన్నో కలలు కన్నాడు. ఒక సుందర స్వప్నంగ ఊహించుకున్నాడు. ముచ్చటయిన తన ఇంట్లో తను, తన భార్య ముద్దులొలికే ఇద్దరు పిల్లలు హాయిగ ఉండాలని, తల్లి, తండ్రి మధ్య తన పిల్లలు అపురూపంగా పెరగాలని అతని ఆశ, ఆరాటం, తను పడిన బాధలు తన పిల్లలు పడకూడదని అతని కోరిక. అతను అనుకున్నదేమిటీ? జరిగినదేమిటీ? పెళ్ళి పిల్లలు అంటే విరక్తి కలిగిన భార్య తనకు లభించింది. తన జీవితానికి మార్గ దర్శకుడయిన మహీధర్ రావుగారి అభ్యర్థనను, కోరికను త్రోసి పుచ్చలేక ప్రీతిని పెళ్ళాడాడు. ప్రీతి అందం అతనికి నచ్చింది. అది తప్ప అతనికి ఆమెలో ఏది నచ్చలేదు. ఆమె వింత ధోరణి అతనిని కలవరుస్తుంది.

ప్రీతి నోరు తెరిచి మాట్లాడిన మొదటి మాట నాకు పెళ్లంటే యిష్టం లేదు. మా అంకుల్ మాటను తీసెయ్యలేక చేసుకున్నాను. నాకు పెళ్ళి అంటే పరమ అసహ్యం. పిల్లలు నా కిష్టం లేదు. మనకి పుట్టటానికి వీల్లేదు.

దానితో మురళికృష్ణ సుందర స్వప్నం చెదిరిపోయింది. తియ్యని కల కరిగిపోయింది. నవనాడులు కృంగిపోయాయి. ఆవేశం కట్టలు త్రెంచుకుంది. కానీ తమాయించుకున్నాడు. ఎందుకు మహీధర్ రావుగారికి యిచ్చిన మాట కోసం ప్రీతి మనస్సు మార్చటానికి ప్రయత్నించాలి. చిన్నప్పటి నుంచి ఆమెలో పేరుకుపోయిన పిచ్చి ఆలోచనలను కూకటి వేళ్ళతో సహా నరికి వెయ్యాలి. ఆమెను మార్చాలి. అందాకా తన కోరికలకు, ఆశలకు సమాధి కట్టాలి. ఓర్పుతో వుండాలి. సహనంతో ఎదురు చూడాలి. తప్పక ఆరోజు వస్తుంది. అవును ఆ మంచి రోజు కోసం తను ఎదురు చూస్తూ గడపాలి. అని మనస్సులో అనుకున్నాడు.